RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 13 | సంచిక : 54 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 17 శనివారం,మే,2025 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## టీ స్టాల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న సింగిరెడ్డి పద్మారెడ్డి




- **ముఖ్యఅతిథిగా పాల్గొన్నమాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,కొత్త కిషోర్ గౌడ్**

మేడిపల్లి,మే16(నగరనిజం)బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ టెలిఫోన్ కాలనీలో టీ స్టాల్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి,మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ టీ స్టాల్ ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దానగళ్ళ యాదగిరి, పొన్నం తరుణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సిఎం సహాయ నిధి చెక్కులు అందజేత

- **మాజీ సర్పంచ్ రాములమ్మ శేఖర్**



చౌడాపూర్ మండల ప్రతినిధి మే16(నగర నిజం):సిఎం సహాయ నిది పేదలకు వరమని చాకలిపల్లి మాజి సర్పంచ్ రాములమ్మ శేఖర్ అన్నారు.చాకలి పల్లి గ్రామంలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం సిఎం రిలీఫ్ ఫండ్ చెకులను లబ్ది దారులకు అందజేశారు.చాకలిపల్లి గ్రామానికి చెందిన చెంచు మంగమ్మకి 17500 రూపాయల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులని లబ్ది దారులకు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు.ఈ సందర్భంగా లబ్ది దారులు మాట్లాడుతూ...వైద్య సహాయం కొరకు సీఎంఆర్ఎఫ్ నిధులనుంచి నిదులు తమకు అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు లబ్ది దారులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు గోన్య నాయక్,తిరుమల రాములు,శేరి కేశవులు,పెద్దబావి విజయ్,గౌడుగు బలరాజ్,అనిల్,శేరీ చెన్నయ్య,బోల్ల కేశవులు,బొక్క నర్సింలు,చెంచు మసయ్య,పాండు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 25 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సేకరణ

- **వరి ధాన్యం కొనుగోలు, మౌలిక సదుపాయాలపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**
- **మంత్రి సమీక్ష సమావేశంలో పాల్గొన్న వికారాబాద్ జిల్లా కలెక్టర్**




వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 16 నగర నిజం : వికారాబాద్ జిల్లాలో ఇప్పటివరకు 25 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని సేకరించినట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.శు క్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి వరి కొనుగోలు, సన్న బియ్యం పంపిణీపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌరసరఫరాల కమిషనర్ డి.ఎస్. చౌహాన్ లతో కలిసి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి వరి ధాన్యం కొనుగోలు, కొనుగోలు కేంద్రాలలో మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వికారాబాద్ జిల్లాలో వరి ధాన్య సేకరణపై మంత్రి ఆరా తీయగా జిల్లాలో 128 వరి కొనుగోలు కేంద్రాల్లో వరి కొనుగోలు ప్రక్రియను మొదలు పెట్టామని, ఇప్పటికే 25 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని సేకరించినట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వివరించారు. కేంద్రాల్లో మౌలిక సదుపాయాలతో పాటు కావలసిన తాడిపత్రిలు, సంచులు, తేమ యంత్రాలను ఏర్పాటు చేశామని మంత్రికి తెలిపారు. వరి ధాన్యాన్ని కొనుగోలు చేసిన రైతులకు నిర్దిష్టమైన సమయంలో వారి ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, డిఆర్డిఓ శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## నేదునూరులో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన పంచాయతీ కార్యదర్శి రాజేష్ గౌడ్



కందుకూరు,మే 16(నగర నిజం) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి పిలుపుమేరకు. మహేశ్వరం నియోజవర్గం ఇన్చార్జికిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం కందుకూరు మండల పరిధిలోని నేదునూరు గ్రామంలో నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి పంచాయతీ కార్యదర్శి రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు.ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులైన దోమ పార్వతమ్మ, శెరిగె వెంకటమ్మ, అంకగల్ల కవితలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరయ్యాయి.వారి ఇండ్ల నిర్మాణానికి ఈ సందర్భంగా భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో కందుకూరు మండలం మాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్ రెడ్డి, కందుకూరు మండల ఇందిరమ్మ కమిటీ కో-ఆర్డినేటర్ ఎండి.అఫ్జల్ బేగ్,ఇంద్రమ్మ కమిటీ డైరెక్టర్లు ఏ.బాలయ్య,జి.సంజీవరెడ్డి, ఎం.నాగరాజు,వి మంజుల,ఏఎంసీ డైరెక్టర్ అంకగల పుష్ప దర్శన్,సింగిల్ విండో డైరెక్టర్ సాదా పాండురంగారెడ్డి,గ్రామ అధ్యక్షులు బొర్ర సురేష్,మాజీ సర్పంచ్ పెద్దింటి యాదిరెడ్డి,మాజీ ఉపసర్పంచ్ బి.శ్రీనివాస్, రైతు విభాగం అధ్యక్షులు జి.సురేందర్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు బోయ భాస్కర్,జి. మాధవరెడ్డి, ఏ.సంజీవ, ఎండి.సల్మాన్, ఏజగన్,చంద్రారెడ్డి, యు.సాయిలు, విశ్రీరాములు, కరీంబేగ్, ఎన్.శ్రీరాములు, పాండు,బిక్షపతి,జంగయ్య,ఎర్ర నరసింహ,బాలకృష్ణ, మల్లయ్య, యాదయ్య, ఎస్.రాజు,భాస్కర్,ఉంగూరి యాదయ్య, మహిళలు పి.యాదమ్మ, నీలమ్మ, సుశీల, వనజ,బాలమ్మ, ఏ.నీలమ్మ, బాలమణి, అండాలు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ‘మౌలిక వసతుల కల్పనకు కృషి’



- **ముఖ్యమంత్రి కార్యదర్శి అజిత్ రెడ్డి**
- **ఆరుట్ల ప్రభుత్వ పాఠశాల సందర్శన**

ఇబ్రహీంపట్నం, మే 16 ( నగరనిజం ) : ప్రభుత్వ పాఠశాలల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ముఖ్యమంత్రి కార్యదర్శి అజిత్ రెడ్డి అన్నారు. మంచాల మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆయన రాష్ట్ర విద్యా కమీషన్ ఛైర్మన్ ఆకునూరి మురళితో కలిసి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. పాఠశాలలో విద్యా ప్రమాణాలు పెంచుతామని అన్నారు. విద్యార్థులు పాఠశాలలో 100 శాతం చేరేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. భవిష్యత్ తరాలకు మెరుగైన విద్యా అవకాశాలను కల్పిస్తామన్నారు. పాఠశాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యాశాఖ సభ్యులు ప్రొఫెసర్ విశ్వేశ్వర్ రావు, వెంకటేష్, జ్యోత్స్న రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి సుషిందర్ రావు, మండల విద్యాశాఖ అధికారి రాందాస్, ఆరుట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరిధర్ గౌడ్, మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎండీ జానిపాషా, జంగయ్య, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారం ఇంటర్ అడ్వాన్స్డ్ సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించాలి

- **పరీక్షల సమయంలో మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలి**
- **పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు**
- **ఈ నెల 22 నుంచి 28 వరకు ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు**
- **జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 16 నగరనిజం :తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఇంటర్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిబంధనల ప్రకారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. ఇంటర్ పరీక్షల అధ్యక్షతన నిర్వహించిన ఇంటర్ పరీక్షల జిల్లా సమన్వయ సమావేశం లో ఆయన మాట్లాడుతూ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు రెండు సెషన్ల లో నిర్వహిస్తున్నందున దానికనుగుణంగా ఆర్టీసీ రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం లో మెడికల్ డిపార్ట్మెంట్ ద్వారా మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్షలు 2 సెషన్ల లో నిర్వహిస్తున్నందున అంతరాయం లేకుండా విద్యుత్తు అందించాలన్నారు. పోస్టల్ డిపార్ట్మెంట్ పార్సెల్స్ కోసం తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని అన్నారు. పరీక్షలకు అవసరమైన ఇన్విజిలేటర్లను జిల్లా విద్యాధికారి కేటాయించడం జరుగుతుందని అన్నారు. పరీక్షలు ఈ నెల 22 నుండి 28 వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 వరకు మొదటి సంవత్సరం పరీక్షలు అదేవిధంగా ద్వితీయ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం 2.30 నుండి 5.30 వరకు నిర్వహిస్తామని అన్నారు. జిల్లా లోని 10 పోలీస్ స్టేషన్ల పరిధి లో 20 పరీక్ష కేంద్రాలలో మొదటి సంవత్సరం జనరల్ లో 5217, ఒకేషనల్ లో 457 ద్వితీయ సంవత్సరం జనరల్ లో 2071, ఒకేషనల్ లో 314 విద్యార్థులు హాజరువుతున్నారని అన్నారు. ఈ సమావేశం లో అడిషనల్ కలెక్టర్ లింగ్యా నాయక్ గారు, జిల్లా మెడికల్ ఆఫీసర్ వెంకట రవణ ఆర్ టీ సీ డిపో మేనేజర్ అరుణ వివిధ శాఖల అధికారులు జిల్లా ఇంటర్ నోడల్ అధికారి శంకర్ నాయక్ జిల్లా పరీక్షల సమన్వయ కమిటీ సభ్యులు నర్సింహా రెడ్డి, సత్తయ్య, ప్రిన్సిపాల్ సురేశ్వర స్వామి ఎస్ . ఈ . ట్రాన్స్కో రవి ప్రసాద్, పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం అద్భుతమైన ఘట్టం

- **నిరుపేదలకు అండగా ఇందిరమ్మ ఇళ్ల పథకం**



కందుకూరు,మె16(నగర నిజం) :నిరుపేదలకు అభయహస్తం ఇందిరమ్మ ఇండ్ల పథకం అని హౌసింగ్ డిఈ ఆర్.బిక్కు నాయక్, హౌసింగ్ ఎఈ సిఎచ్.వెంకటేశ్వర రావులు పేర్కొన్నారు.శుక్రవారం కందుకూరు మండల పరిధిలోని లేమూరులో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నిరుపేదలకు అండగా ఇందిరమ్మ ఇళ్ల పథకం ఉంటుందని ఆర్థిక స్థోమత లేక నిరుపేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మాజీ ఎమెల్యే నియోజక వర్గం ఇంచార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డిలకు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ఈ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడ్తున్నారని వారు తెలిపారు.రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేద అర్హులందరికీ ఈ పథకం వర్తింపజేయాలని ప్రజా పాలనలో నమోదు చేసుకున్న అర్హులందరికీ ముందుగా ఇండ్లు ఇస్తామని దశల వారీగా గూడు లేని నిరుపేదల సొంత ఇంటి కల నెరవేర్చడం ప్రభుత్వ సంకల్పమని వారు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కందుకూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోరుప్రోలు రాణా ప్రతాప్ రెడ్డి,మాజీ ఎంపిటిసి మూల హన్మంత్ రెడ్డి,సీనియర్ నాయకులు డిల్లి శ్రీధర్ ముదిరాజ్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు మూల ఇంద్రారెడ్డి,మంచాల భాస్కర్,గుల్వి దేవేందర్,మహమ్మద్ రహీమ్,ఇందిరమ్మ లబ్ధిదారులు గంగరి పద్మరాణి,చింతకింది పార్వతమ్మ,ఎండి. సోహైల్,గంగరి దర్శన్,కాల్వ అండాలు, పండల సాయిబాబా గ్రామస్తులువంగ పవన్ రెడ్డి,గూడూరు మధుకర్ రెడ్డి,చిన్నగాళ్ల కృష్ణ,గంగరి దర్శన్,మంచాల లక్ష్మయ్య,మంచాల రాములు,సిఎచ్. రాజభూషణం,గంగరి గణేష్,మంచాల స్వామి,యాచారం జంగయ్య,గంగరి ఈశ్వరయ్య, మంచాల జగన్,కత్తుల సురేష్, కాశంశెట్టి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న మోది సర్కార్

- **జూన్ 9న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి**
- **సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్**



ఇబ్రహీంపట్నం, మే 16 ( నగరనిజం ) : ప్రజావ్యతిరేక విధానాలను మోది సర్కార్ అవలంభిస్తుందని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ ఆరోపించారు. జూన్ 9న జరగనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. శుక్రవారం యాచారం మండల పరిధిలోని గున్గల్ క్రీడా క్షేత్రంలో కార్మికులతో ఆయన సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కార్మికులకు కేంద్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తోందని మండిపడ్డారు. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు అనుకూలమైన చట్టాలను రద్దు చేసి, కార్మికులకు వ్యతిరేకమైన చట్టాలను తెచ్చి తీవ్ర అన్యాయం చేస్తోందని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కేంద్ర ప్రభుత్వం అధిక ధరలను పెంచి పేదల నడ్డి విరుస్తుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. క్రీడా కార్మికులందరికీ జాతీయ పండుగ సందర్భంగా వేతనాలతో కూడిన సెలవు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలన్నారూ. క్రీడా కార్మికులందరిని పర్మినెంట్ చేసి కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జూన్ 9న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమ్మెలో ప్రతి కార్మికుడు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పెండ్యాల బ్రహ్మయ్య, మండల కన్వీనర్ చందూ, క్రీడాక్షేత్రం నాయకులు శ్రీకాంత్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షం వల్ల ఆగమైతున్న ధాన్యం రైతులు

- **తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి.**



మేడ్చల్ మే 16 (నగర నిజం) మేడ్చల్ మండలంలో అకాల వర్షాల కారణంగా ధాన్యం రైతులు ఆగమవుతున్నారు. మండలంలో గురువారం రాత్రి కురిసిన అకాల వర్షానికి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో,రైతుల కల్లాలలో ఆరబోసిన వడ్ల ధాన్యం తడిసి ముద్దయింది. ఆరుగాల కష్టాన్ని కాపాడుకోవడానికి రైతులు అష్టకష్టాలు పడ్డారు.మండలంలో బండ మాదారం, శ్రీరంగవరం, నూతన్ కల్, డబిల్ పూర్, ఎల్లంపేట్, తో సహా తదితర గ్రామాలలో రైతులు ఆరబోసిన ధాన్యం వర్షానికి కొట్టుకపోయింది. కళ్లెదుటే ధాన్యం వర్షపు నీటిలో కొట్టుకపోవడంతో.. రైతులు చేసేదేమిలేక లబోదిబోమన్నారు. కొంతమంది రైతులు ముందస్తుగా అప్రమత్తమై టార్పాలిన్ కవర్లను ధాన్యంపై కప్పి కాపాడుకోగా మరికొంత మంది రైతులు సమయానికి ధాన్యం రాశుల వద్దకు చేరుకోకపోవడంతో.. వరి ధాన్యం తడిసి ముద్దైంది. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి ఆదుకోవాలని పలువురు రైతులు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

## బాకరం గ్రామంలో పాశువులలో గాలి కుంటు వ్యాధి రాకుండా టీకాలు "డా దేవిరెడ్డి"



మొయినాబాద్, మే 16(నగర నిజం) బాకరం గ్రామంలో పశువైద్య అధికారి డా.దేవి రెడ్డి వి ఎ ఎస్ పశువులలో గాలి కుంటు వ్యాధి రాకుండా గాలికుంటు టీకాలు ప్రోగ్రామ్ జరిగింది కాబట్టి రైతుల పశులకు తప్పకుండా గాలి కుంటూ వ్యాధి టీకాలు వేయించాలి.పశువులలో గాలి కుంటు వ్యాధి రాకుండా గాలికుంటు టీకాలు , పశువులు అన్నిటికి ఇవ్వడం జరుగుతుంది.ఈ ప్రోగ్రామ్ లో బాగంగా ఈ రోజు బాకారం గ్రామంలో ఉచితంగా వాక్సిన్ ఇవ్వడం జరిగింది. రేపు కూడా వాక్సినేషన్ ప్రోగ్రామ్ బకారం లో జరుగుతుంది.కావున రైతులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మనవి.. ఈ కార్యక్రమంలో ఓ . ఎస్ రవి, రైతులు పాల్గొన్నారు.

## అరిస్టాటిల్ పీజీ కళాశాలలో అంతర్జాతీయ సదస్సు ప్రారంభం

**• తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్పర్సన్ ప్రొఫెసర్ బాలకృష్ణ రెడ్డి.**



మొయినాబాద్,మే16(నగర నిజం) మేనేజ్మెంట్ విద్యలో సమాజంపై సానుకూల ప్రభావాన్ని కలిగించవచ్చునని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్పర్సన్ ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ వెనకాల గల అరిస్టాటిల్ పీజీ కళాశాలలో సుస్థిర ప్రపంచం కోసం మరియు ఆవిష్కరణ పేరుతో అంతర్జాతీయ సదస్సును ఘనంగా నిర్వహించారు ఈ సదస్సులో ప్రపంచం నలుమూలల నుండి అకాడమీ పరిశోధకులు పరిశ్రమ నేతలు విద్యార్థులు పాల్గొన్నారు ఈ కార్యక్రమం అరిస్టాటిల్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్పర్సన్ ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సుల పేపర్ ప్రజెంటేషన్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత యువతలో ఔత్సుక ఆలోచనలు ధోరణిని పెంపొందించవలసిన అవసరం ఉందన్నారు యువతలో మార్పులు తీసుకురావడానికి అనేక మార్గాలు ఉన్నాయని సూచించారు మేనేజ్మెంట్ విద్యలో భాగంగా చేర్చాలని సూచించారు తద్వారా సమాజంపై సానుకూల ప్రభావాన్ని కలిగించవచ్చునని అభిప్రాయం వ్యక్తం చేశారు ఉస్మానియా విశ్వవిద్యాలయం డీన్ సీనియర్ ప్రొఫెసర్ శ్రీరాములు మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో సుస్థిర ఆవిష్కరణ పై సదస్సు ఎంతో మంచిది అన్నారు ఉస్మానియా విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న కళాశాలలో ఇలాంటి ప్రాముఖ్యత కలిగిన సదస్సును నిర్వహించిన అరుదైన సంస్థగా అరిస్టాటిల్ పిజి కళాశాల నిలుస్తుందని పేర్కొన్నారు. స్కై లైన్ యూనివర్సిటీ యూఏఈ స్పీకర్ మహేష్ మాట్లాడుతూ పర్యావరణ సమస్యలు అవసరాన్ని విశ్లేషించారు పర్యావరణ అనుకూల పరిశ్రమల వైపు యువత నాయకత్వాన్ని తీసుకోవాలని ఆకాంక్షించారు. పీజీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ సదస్సుకు 296 ప్రజెంట్ సెల్ పేపర్ సమర్పణలు నిర్వహించడం జరిగిందన్నారు విషయ వ్యాప్తిని ప్రస్తావిస్తూ కళాశాలలో చేపట్టిన సుస్థిర మరియు ఆవిష్కరణ కార్యక్రమాల వివరాలను తెలియజేశారు భవిష్యత్ కి సిద్ధంగా ఉండే విద్య వాతావరణాన్ని నిర్మించడంలో అరిస్టాటిల్ పీజీ కళాశాల కట్టుబడి ఉందని వివరించారు అనంతరం ముఖ్య అతిథుల చేతి మీదిగా సదస్సుకు సంబంధించిన సావినారును ఆవిష్కరించి సన్మానించారు ఈ కార్యక్రమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం డీన్ శ్రీరాములు మహేష్ అగ్ని. శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా గొంతు ముక్కు చెవులు కోసి దారుణ హత్య





మేడ్చల్ మే 16 (నగర నిజం) మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అత్వెలి లో ని ముస్లిం బస్తిలో అద్దెకు ఉంటున్న దాసరి లలిత ఏ లక్ష్మి (50) అనే మహిళ అదే గ్రామానికి చెందిన అజాజ్ ఇంటిని అద్దెకు ఇచ్చాడు దాసరి.లలిత ఏ లక్ష్మి మేడ్చల్ పట్టణంలోని వెంకటరమణ వైన్స్ లో స్వీపర్ గా పనిచేస్తుందని ఫిర్యాదులో ఇంటి యజమాని అజాజ్ పేర్కొన్నాడు అయితే ఫిర్యాదుదారుని వాగ్మూలం ప్రకారం 16-05-2025న తెల్లవారుజామున 4:00 గంటల ప్రాంతంలో, లలిత గది నుండి పొగలు వస్తున్నట్లు ఇరుగుపొరుగు వాళ్ళు గమనించి అజాజ్కు సమాచారం అందించినట్లు తెలిపాడు.తను వెళ్లి చూడగా బయట నుండి తాళం వేసి ఉండడం గమనించి. తాళం వేసిన తలుపును పగలగొట్టి చూసినప్పుడు లోపల ఆమె మృతదేహం పాక్షికంగా కాలిపోయి కనిపించింది అని తెలిపాడు. ఆమె గొంతు లోతుగా కోసి, ఆమె ముక్కు మరియు చెవులను గుర్తు తెలియని దుండగుడు నగలు దొంగిలించడానికి ప్రయత్నించి, ఆధారాలను నాశనం చేయడానికి రెండవలు ఈ దారుణానికి వడిగట్టవచ్చని పోలీసులు నిర్ధారించారు. మేడ్చల్ పోలీసులు సిఐ సత్యనారాయణ ఇది దారుణ హత్య కేసుగా భావిస్తూ కేసు నమోదు చేసుకొని దుండగుల కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

## క్యాన్సర్ రోగికి వెస్కో సహాయం



హైదరాబాద్ మే 16 (నగర నిజం న్యూస్ )హైదరాబాదు, నేరేడుమెట్, వినాయక నగర్ నివాసి, వడ్రంగి వృత్తిలో ఉన్న మారోజు సోమరాజు (52) గత ఆరు నెలలుగా అడ్వాన్స్డ్ లివర్ క్యాన్సర్ తో బాధపడుతూ, హైదరాబాదులోని బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్లో చికిత్స తీసుకుంటున్నారు. ఇప్పటివరకు సుమారుగా ఐదు లక్షల రూపాయల వరకు చికిత్స నిమిత్తం ఖర్చు చేశారు. ప్రస్తుతం అతని ఆరోగ్యం సహకరించని కారణంగా కీమో చికిత్స నిలిపివేసి, ఆయుర్వేద వైద్యతో కోలుకునే ప్రయత్నం చేస్తున్నారు. అనారోగ్యం కారణంగా చేస్తున్న వృత్తికి దూరమై నెలసరి ఆదాయాన్ని కోల్పోయారు. సోమరాజు పరిస్థితిని తెలుసుకున్న స్థానిక నాయకులు అతని వైద్యానికి ఆర్థిక సహాయం అందించ వలసినదిగా వెస్కో ట్రస్ట్ ను కోరారు. ఈరోజు గౌరవ దాతల సహకారంతో జరిగిన ఒక సేవా కార్యక్రమంలో 41,000/-ల రూపాయల చెక్కు ను ఆర్థిక సహాయంగా వెస్కో ట్రస్ట్ మల్కాజిగిరి ఎమ్మెల్యే మరియు మర్రి రాజశేఖర్ రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మర్రి రాజశేఖర్ రెడ్డి గారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. కార్యక్రమంలో వెస్కో ట్రస్ట్ అధ్యక్షులు బంగారు తాతారావు తో పాటు స్థానిక నాయకులు బంగారు మల్లేష్ ఆచారి, భాషపల్లి రమేష్ చారి, అనంతోజు శ్రవణ్ కుమార్, గోపాల్ ముదిరాజ్, బద్దం పరశురాం రెడ్డి, మారోజు సుకుమార్ తదితర ప్రభృతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు బంగారు తాతారావు మాట్లాడుతూఆదాయం లేక, వైద్య ఖర్చుల నిమిత్తం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్న సోమరాజు గారికి సహాయం చేసిన గౌరవ దాతలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## ఎన్ఎఫ్సి దగ్గర బ్రిడ్జ్ విస్తరణ, మౌలాలి స్టేషన్ ఆధునీకరణకు కూడా చర్యలు చేపట్టాలి

**• దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారి అరుణ్ కుమార్ జైన్ ని కలిసిన ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్**



హైదరాబాద్ మే 16 (నగరనిజం న్యూస్ ) ఒకవైపున మెట్రో రైల్ చార్జీలు పెరిగిన నేపథ్యంలో ఇండియన్ రైల్వేస్ ద్వారా హైదరాబాద్ మహానగరంలో పలు ప్రాంతాల ను కలుపుతూ నడుస్తున్న ఎం ఎం టి ఎస్ ను పౌరులు సద్వినియోగం చేసుకునే విధంగా రైల్వే అధికారులు ప్రయత్నాలు ముమ్మరం చేయాలని దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారి అరుణ్ కుమార్ జైన్ ని కలిసిన సందర్భంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ సూచించారు ఎన్ ఎఫ్ సి దగ్గర బ్రిడ్జ్ విస్తరణ, మౌలాలి స్టేషన్ ఆధునీకరణ కు కూడా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు , చర్లపల్లి రైల్వే టర్మినల్ ప్రయాణికులకు కనీస సౌకర్యాలు ఏర్పాటు కొరకు జిహెచ్ఎంసి ,ఆర్టిసి, ఐ డి సి ,రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కూడా విజ్ఞప్తి చేశారు, ఇతర సంబంధిత రైల్వే ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు.

## కంచ గచ్చిబౌలి చెట్ల నరికివేతపై సుప్రీం ఆగ్రహం

**• ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ హర్షం**



హైదరాబాద్, మే 16, (నగరనిజం న్యూస్ )కంచ గచ్చిబౌలి భూముల్లో చెట్ల నరికివేత వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీం కోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం. .. పర్యావరణం తరపున మాట్లాడేవారు ఎవరూ లేరన్న నిర్లక్ష్యంతో, ఎవరేమి మాట్లాడినా మేము పట్టించుకోము అనే రీతిలో నిరంతరం పర్యావరణ విధ్వంసాలకు పాల్పడే వారికి కోర్టు హెచ్చరిక చెంపపెట్టని, కంచగచ్చిబౌలిలో తక్షణమే చెట్లు నాటి పూర్వస్థితిని నెలకొల్పకుంటే రాష్ట్ర ప్రధాన కార్యదర్శితోపాటు అనేకమంది అధికారులు జైలుకు వెళ్ళాల్సి ఉంటుందని సుప్రీం చేసిన హెచ్చరికపై "ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు రంగయ్య హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ. .. పాలక పార్టీలకు, ప్రభుత్వాలకు కేవలం అధికార అవసరంతో కూడిన అభివృద్ధి మంత్రమే ఉండకూడదని, తరాలు సుభిక్షంగా ఉండాలంటే పర్యావరణ పరిరక్షణ తోనే సాధ్యమన్న ధ్యాస ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఏ ప్రభుత్వాలకైనా పర్యావరణ సుస్థిరత కు పెద్దపీట వేయాలన్న ఆలోచన ఉండాలని ఆయన హెచ్చరించారు. ఓట్ల రాజకీయాలతో పర్యావరణ భావజాలానికి చెల్లుచీటీ కట్టిన ప్రభుత్వాలకు, అధికారులకు సుప్రీం సిజేఐ జస్టిస్ గవాయ్ ఆగ్రహం ఒక హెచ్చరిక అని, దాన్ని ఒక తారక మంత్రం లా తీసుకొని ఇకనైనా పర్యావరణ పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని రంగయ్య విజ్ఞప్తి చేశారు. ఏదేమైనా అనేక కీలక సందర్భాల్లో బాధితుల తరపున కోర్టులు ప్రత్యేక చొరవ తీసుకొంటుండటం భారత న్యాయ వ్యవస్థ తన ఔన్నత్యాన్ని నిరంతరం నిలబెట్టుకోవడం అభినందనీయమని రంగయ్య పేర్కొన్నారు.
సుప్రీం ధర్మాసనం చొరవకు ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్
(ఈపీ డీసీ )ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## హెచ్.టి.యు తెలంగాణ స్టేట్ డైరెక్టర్గా డాక్టర్ కాకుమాను లూర్దు జ్యోతి



హైదరాబాద్ మే 16 (నగరనిజం న్యూస్ )హోప్ థియాజికల్ యూనివర్సిటీ టాటా మని ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ డాక్టర్ కాకుమాను లూర్దు జ్యోతి హెచ్ టి యు తెలంగాణ స్టేట్ డైరెక్టర్ గా నియామితులైనారు. ఈ మేరకు హైదరాబాద్ లో జరిగిన ఓ కార్యక్రమం లో ఎక్స్ మినిస్టర్ సముద్రాల వేణుగోపాల చారి, ఐఏఎస్ రిటైర్డ్ డాక్టర్ రెవిరెన్స్ చంద్రవదన, ప్రిన్సిపల్ సెక్రెటరీ గవర్నమెంట్ ఆఫ్ జాయింట్ స్టేట్స్ ఆఫ్ ఏపీ, వి. సంజయ్ నాయుడు, రిటైర్డ్ జడ్జి మధుసూదన్ , హెచ్ టి యు చైర్మన్ డేవిడ్, హెచ్ టి యు నేషనల్ డైరెక్టర్ డి. పాండు ప్రేమ్ కుమార్ చేతులు మీదుగా డైరెక్టర్ ఆఫ్ హెచ్ టి యు స్టేట్ ఆఫ్ తెలంగాణ పోస్టు ను అందుకున్నారు. తనపై గల నమ్మక తో తనకు ఈ పోస్ట్ ను ఇచ్చి నందులకు సర్వదా కృతజ్ఞురాలిగా ఉంటూ పోస్ట్ న్యాయం చేయటానికి కృషి చేస్తానన్నారు.మీ అందరి సహకారం మీరు నాకు తోడుండాలని ఆ దేవున్ని ప్రార్థిస్తున్నానన్నారు.

## డెంగ్యూ వ్యాధి సోకకుండా అవగాహన కల్పించిన వైద్యులు...



మెదక్ బ్యూరో/ నగర నిజం మనోహరాబాద్, మే 16 :మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యులు మరియు సిబ్బంది మనోహరాబాద్ లోని పలు విధులగుండా తిరుగుతూ సీజనల్ కాలపు డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు, ముఖ్యంగా వీధుల్లో గృహాల సమీపంలో గుంతలు ఏర్పడకుండా చూసుకోవాలని, ఒకవేళ గుంతలు ఉన్న వర్షపు నీరు నిలవకుండా చూసుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, గృహాలలో తినుబండారాలపై ఈగలు దోమలు వాలకుండా ఆహార పదార్థాలను భద్ర పరుచుకోవాలని ముఖ్యంగా వర్షాకాలంలో సర్ది, జ్వరం లాంటివి వస్తే తక్షణమే వైద్యులను సంప్రదించాలని తెలిపారు. ఇందులో వైద్యులు తోపాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రేషన్ కార్డులో మార్పులు చేర్పులకు సదావకాశం సద్వినియోగం చేసుకోండి



**• మనోహరాబాద్ ఎమ్మార్వో చంద్రశేఖర్ రెడ్డి..**

మెదక్ బ్యూరో/నగర నిజం: మనోహరాబాద్, మే 16 రేషన్ కార్డులో మార్పులు చేర్పులకు సదవకాశము ప్రభుత్వం కల్పించిందని మనోహరాబాద్ ఎమ్మార్వో చంద్రశేఖర్ రెడ్డి ఏర్పాటు చేసిన సమావేశంలో తెలిపారు, ఈ అవకాశాన్ని మనోహరాబాద్ మండలం లోని వివిధ గ్రామాల రేషన్ కార్డు దారులు క్రొత్త పేర్లను నమోదు చేసుకునే అవకాశంతో పాటు తప్పుగా ఉన్న ఉన్న పేర్లను సరి చేసుకోవాలని ఇంకా రేషన్ కార్డుల్లో ఎలాంటి సమస్య ఉన్న సరి చేసుకోవాల్సిందిగా ఈ సందర్భంగా తెలిపారు.


## కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ: ఎమ్మెల్సీ యాదవ రెడ్డి

**• 31 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు అందజేత..**



మెదక్ బ్యూరో/నగర నిజం: మనోహరాబాద్, మే 16 మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల కార్యాలయంలో శుక్రవారం రోజున మనోహరాబాద్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 31 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్సీ యాదవ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఎమ్మెల్సీతో పాటు పాటు పలువురు కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు, ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడపిల్లల కోసం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం దిగ్విజయంగా ముందుకు తీసుకెళ్తుందన్నారు ప్రతి పేద కుటుంబానికి చెందిన ఆడ బిడ్డకు చేదోడు వాదోడుగా ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు టి. నర్సారెడ్డి, గంగుమల్ల ఎలక్షన్ రెడ్డి, ఎమ్మార్వో. చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ర్యాకల కృష్ణ గౌడ్, ఫ్యాక్స్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి, పాండు, రాజిరెడ్డి, వెంకటేష్, అశోక్, సాయిలు, కొమురెల్లి, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

## చిన్న కుమారుడు రవికుమార్, రజిత వివాహంకు పెద్ద మనసు చేసుకొని తప్పకుంట పెద్దమనసు చేసుకొని రాగలరు




(నగర నిజం ) సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం సిరూర్ గ్రామం షాపురం షాపురం హనుమమ్మా రామయ్య చిన్న కుమారుడు రవికుమార్ ముదిరాజ్ రజిత వివాహం యస్ యస్ పంక్షన్ హల్ రాయికోడ్ నుండి కప్పాడు యాక్స్ రోడ్డు కు కలదు కావున బంధుమిత్రులు అధికారులు అనధికారులు రాజకీయ నాయకులు శ్రేయభిలాషులు అభిమానులు కుల బంధువులు భారీ సంఖ్యలో హాజరై నూతన వదు వరులను ఆశీర్వదించి ఆదివారం 18.05.2025 ఉదయం 09.01 నిమిషాలకు వేద పండితులు నిర్ణహించిన ముహూర్తన కలదు కావున మి చల్లని చేతులతో కొన్ని అనివార్య కారనలవాళ్ళ చెప్పక పోయిన మి పెద్దమనసుతో వివాహ వేడుకకు హాజరు కాగలరని వేడుకుంటు అలాగే ముఖ్య అతితగా దుద్దాల మహారాజ్ అలాగే మాజీ శాసన సభ్యులు కులసంగం పెద్దలు పార్టీలకు అతీతంగా భారీ సంఖ్యలో రాగలరని వేడుకుంటు ఆహ్వానించు వారు షాపురం హనుమమ్మా, రామయ్య, విజయ శంకర్, అనిత అశోక్ స్వరూప అంజన్న అంబికా శివకుమార్ అందోల్ నియోజకవర్గం లోని బంధుమిత్రులు సోదర సోదరి మనులు శ్రేయభిలాషులు తప్పకుంట హాజరుకాగలరు రాలేక పోయమని చెప్పక రావాలి మీరు తప్పక మ బాబాయ్ పెండ్లికి అందరు రాగలరు
వినయ్,
సాయిచరణ్ చంద్రవర్ధన్,

# చల్లా కృష్ణ ఇంట ఉప్పలమ్మ వేడుకకు హాజరైన తంబూరి దయాకర్ రెడ్డి




ఖమ్మం: మే 16, ( నగర నిజం బ్యూరో ):ఖమ్మం : కాంగ్రెస్ పార్టీ 59వ డివిజన్ (దానవాయిగూడెం) సీనియర్ నాయకులు చల్లా కృష్ణ ఇంట్లో ఉప్పలమ్మ వేడుక శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి హజరయ్యారు. అమ్మవారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. చల్లా కృష్ణ కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. అనంతరం వారి ఆతిథ్యాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డినీ మర్యాదపూర్వకంగా కలిసిన

- డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ




ఖమ్మం: మే 16, ( నగర నిజం బ్యూరో ): తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులుఈ సందర్భంగా కొరిపల్లి మాట్లాడుతూ మూడు దశాబ్దాల దండోరా ఉద్యమ ఫలితంగా తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ ఏ బి సి లుగా వర్గీకరించడం వలన చట్టబద్ధత జరిగిందని అన్నారు హైదరాబాదులో మినిస్టర్ కోటర్స్ లో మంత్రిని కలిసిన ఆయన దళిత పేదల వర్గాల ప్రజల గురించి మాట్లాడారు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నిరుపేద దళిత కుటుంబాలను గుర్తించి ప్రత్యేక దృష్టితో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు వెంటనే స్పందించిన మంత్రి పొంగులేటి తప్పకుండా నిరుపేద దళితులందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు పొంగులేటి కి కృతజ్ఞతలు తెలియజేసారుతెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ ఉప వర్గీకరణ చేసి ఏ బి సి లుగా వర్గీకరించి చట్ట బద్ధత కల్పించిన తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు కార్యక్రమంలో ఎస్సి ఉప కులాల జేఏసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గౌరవరపు డేవిడ్ రాజు చర్మకారుల సంఘం అధ్యక్షురాలు ఇటుకల లత మాదిగ జేఏసీ అధ్యక్షులు జిల్లా విజయకుమార్ సామాజిక ఉద్యమ నేత పుల్లూరు గౌతమ్ శ్రీనివాస్ నాగరాజు మాదిగ సత్యనారాయణ జంగం వెంకయ్యజంగం నాగరాజు రవిబాబు నవీన్ భద్రయ్య తదితరులు పాల్గొన్నారు

# యువజన నేతకు కన్నీటి వీడ్కోలు

- సదా ప్రవీణ్ పాడే మోసిన గొంగిడి మహేందర్ రెడ్డి
- అంత్యక్రియల్లో పాల్గొన్న బీ ఆర్ ఎస్ నాయకులు, శ్రేణులు



యాదగిరిగుట్ట మే 16:(నగర నిజం న్యూస్)యువజన నాయకుడు యాదగిరిగుట్ట పట్టణ బీఆర్ఎస్ యువజన నాయకుడు సదా ప్రవీణ్ కుమార్ ముదిరాజ్ గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. అయితే శుక్రవారం యాదగిరిగుట్ట లో జరిగిన అంత్యక్రియలలో పాల్గొన్న డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి యువజన నాయకుని పాడే మోసి తుది వీడ్కోలు పలికారు. భారీ సంఖ్యలో పార్టీ నాయకులు,శ్రేణులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్‌లో మెరుగైన సాగు పద్ధతులపై అవగాహన కార్యక్రమం




జగదేవపూర్ మండలం, మే,16,(నగరనిజం): దౌలాపూర్ గ్రామంలో ఆయిల్ ఫామ్ తోటలో ఉద్యాన, వ్యవసాయ మరియు ఆయిల్ ఫెడ్ అధికారులు రైతులకి ఆయిల్ పామ్ లో మెరుగైన సాగు పద్ధతులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. జగదేవపూర్ మండలము లో 582 ఎకరాల్లో పంట సాగులో ఉంది. 2021,22 ఆర్థిక సంవత్సరంలో ఆయిల్ ఫామ్ తోట వేసిన రైతులైన ఉపేందర్ రెడ్డి మరియు మంజ నర్సమ్మ రైతులు మొదటి కాపు కోత తీసుకోవడం ప్రారంభించారు. క్షేత్రస్థాయిలో ఆయిల్పాం తోటలను సందర్శించి రైతులకు సలహాలు ఇవ్వడం జరిగింది.ఆయిల్ ఫెడ్ ఏరియా ఆఫీసర్, శంకర్ మాట్లాడుతూ రైతు సోదరులు ఆయిల్ పామ్ పంట మన మండలంలో వస్తదా రాదా అని అపోహ ఉండకూడదు, రెండున్నర అంగుళాల నీటి లభ్యత కలిగిన రైతును ఐదు ఎకరాల వరకు ఆయిల్ ఫామ్ సాగు చేయొచ్చు అని తెలియజేశారు. చిన్న సన్న కారు రైతులు కూడా ఆయిల్ పామ్ వేసి ,అంతర పంటలగా కూరగాయలు, బొప్పాయి, అరటి మరియు పూల మొక్కలు నీడను ఆశ్రయించే మొక్కలను పెంచి అధిక దిగుబడి పొందవచ్చు మరియు గొర్రెల పెంపకాలు, డైరీ ఏర్పాటు చేసుకొని అదనపు ఆదాయాన్ని పొందవచ్చు అని తెలియజేశారు. మండల ఉద్యాన అధికారి డి. రమేష్ మాట్లాడుతూ మొక్క సబ్సిడీ, డ్రిప్ సబ్సిడీ వివరాలు క్లుప్తంగా వివరించారు. రైతులకి కూరగాయలు మరియు పండ్ల తోటల్లో యాజమాన్య పద్ధతు లు మరియు ఉద్యాన శాఖ ద్వారా అందిస్తున్న కూరగాయల నారు మల్చింగ్ శాశ్వత పందిళ్ళపై కూరగాయల సాగు పై సబ్సిడీ వివరాలను వివరించారు. వ్యవసాయ అధికారి వసంతరావు నేల సంరక్షణ, సిఫారసు మేరకు యూరియా వాడకం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫ్ఫీసర్ విజయ్,వ్యవసాయ విస్తరణ అధికారులు ఎం.డి ఖలీల్ మరియు రైతులు ఉపేందర్ రెడ్డి, బంగారు రెడ్డి, మైపాల్ రెడ్డి సుధాకర్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మార్వో సుజాత



**కుకునూరుపల్లి మండలం , మే,16,(నగరనిజం): మండల కేంద్ర పరిధిలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఎమ్మార్వో సుజాత పరిశీలించారు.ఈ సందర్భంగా ఇంత వరకు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు, రైస్ మిల్లులకు తరలించిన వివరాలు మద్దతు ధర చెల్లించిన వివరాలు మొదలగు అంశాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఏదైనా సమస్య వస్తే తమ దృష్టికి తీసుకురావాలని రైతులకు సూచించారు.**

# పూలే, అంబేద్కర్ ఆశయ సాధన కృషి చేస్తున్న అడ్వకెట్ టి. రాజు.



- బొగ్గుల చందు,మాజీ కౌన్సిలర్ గజ్వేల్ ప్రజ్ఞాపూర్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , మే,16,(నగర నిజం): విద్యతోనే మన జీవితం ఉన్నతంగా మార్చుకోవచ్చు అన్న పూలే,అంబేడ్కర్ గార్ల ఆశయాన్ని నిజం చేయడానికి విద్యకు పెద్ద పీటలు వేస్తున్న టి. రాజు ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయల ఏర్పాటుతో పాటు,తన ఇంటిలోనే గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసి వివిధ పోటీ పరీక్షలకు సన్నిద్ధం అవుతున్న నిరుపేద నిరుద్యోగులకు పుస్తకాలు,వసతులు ఏర్పాటు చేస్తున్నందుకు ఆయనకు ధన్యవాదాలు.. నిజమైన అంబేద్కర్ ఆశయ సాధకుడు టి. రాజు కి మనసుపూర్తిగా ధన్యవాదాలు. విద్యకు పెద్ద పీట వేద్దాం , మన భావి భారత యువతరానికి మంచి జీవితాన్ని అందుకోవకడానికి మార్గం చూపిద్దాం.విద్యనే మన భవిష్యత్తు, మన దేశ భవిష్యత్తు స్వర్ణమయం చేస్తుందని మనం గుర్తిద్దాం అని బొగ్గుల చందు అన్నారు

# నార్కటిక్స్ డాగ్స్‌తో విస్తృతంగా తనిఖీ కార్యక్రమం

- గజ్వేల్ అడిషనల్ ఇన్స్పెక్టర్ ముత్యంరాజు ఆధ్వర్యంలో



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , మే,16,(నగరనిజం): గజ్వేల్ పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ ఆవరణ, సంగాపూర్ రోడ్డు, ఇందిరాపార్క్ చౌరస్తా, తూప్రాన్ రోడ్, మరియు హెూటల్స్ పాన్ షాప్స్ మరియు శివారు ప్రాంతంలో నార్కోటిక్ డాగ్స్ తో విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగింది.గంజాయి ఇతర మత్తుపదార్థాల బారిన పడకుండా తల్లిదండ్రులు పిల్లలను ఒక కంటితో కనిపెడుతూ ఉండాలి.గంజాయి ఇతర మత్తుపదార్థాల నివారణ గురించి నార్కటిక్స్ డాగ్స్ అనుమానస్పద ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించడం జరిగింది గంజాయి రహిత జిల్లా గురించి ప్రతి ఒక్కరూ సహకరించాలి.ఈ సందర్భంగా గజ్వేల్ అడిషనల్ ఇన్స్పెక్టర్ ముత్యం రాజు మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ మేడమ్ ఆదేశానుసారం పట్టణ శివారు ప్రాంతంలో మరియు ఇతర అనుమానాస్పద ప్రదేశాలలో డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి నార్కోటిక్ డాగ్స్ తో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు మరియు మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్స్ ఎవరైనా కలిగి ఉన్నా లేక అక్రమంగా రవాణా చేసిన పాన్ షాపులలో కానీ ఇతర షాపులలో అమ్మిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గంజాయి ఇతర మత్తుపదార్థాలు ఎవరైనా కలిగి ఉంటే అమ్మిన విక్రయించిన వెంటనే డయల్ 100 లేదా గజ్వేల్ పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.పోలీస్ సిబ్బంది డాగ్ స్క్వాడ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్‌లో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తానీలు రోహింగ్యలను గుర్తించి చర్యలు తీసుకోవాలి

- బిజెపి గజ్వేల్ మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్




గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , మే,16,(నగర నిజం): గజ్వేల్ లో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తానీలు రోహింగ్య లను గుర్తించి చర్యలు తీసుకోవాలని బిజెపి గజ్వేల్ మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల జమ్మూ కాశ్మీర్ పర్యాటక కేంద్రమైన పహల్గన్ లో ఉగ్రవాదుల దాడి లో 26మంది భారతీయులు మరణించిన అనంతరం భారత కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం లో భాగంగా భారతదేశంలో ఉన్న పాకిస్తాన్ రోహింగ్యలు మన దేశం నుండి వెళ్లిపోవాలని కేంద్రం ఆదేశించడం జరిగింది.ఆ యొక్క ఉత్తర్వులను ఖచ్చితంగా పాటించాలని అదేవిధంగా గజ్వేల్ మండలం పరిధిలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తానీలు రోహింగ్యలను గుర్తించి చర్యలు తీసుకోగలరని మండల డిప్యూటీ తహసిల్దార్ భార్గవ్ కీ రెఫరెండం అందజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు ఇప్ప స్వామి,రామకంత్, ప్రభాకర్, భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్, అరవింద్,రాజు, స్వామి, గణేష్, శ్రావణ్,రాజు, రామస్వామి, గణేష్, నర్సింలు, మదుసుధన్,తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్‌లో లైఫ్ క్యూర్ హాస్పిటల్ ప్రారంభం




గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , మే,16,(నగరనిజం): గజ్వేల్ పట్టణం లోని అయ్యప్ప దేవాలయం ఎదురుగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన లైఫ్ క్యూర్ హాస్పిటల్ శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి, మాజీ ఎఫ్ డీ సీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్తా మాట్లాడుతూ లైఫ్ క్యూర్ హాస్పిటల్ శివకుమార్, హాస్పిటల్ డాక్టర్స్ కు అభినందనలు తెలిపారు, లైఫ్ క్యూర్ హాస్పిటల్ ప్రజలకు అందుబాటులో ఉంటూ నాణ్యమైన సేవలు అందించి మంచి పేరు సంపాదించాలని ఆకాంక్షించారు.

# రక్షణ రంగానికి 50 వేల కోట్ల బడ్జెట్ కేటాయింపు




- రక్షణ రంగం బడ్జెట్ చారిత్రాత్మక నిర్ణయం
- బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మున్నూరు రవీందర్ హర్షం

వనపర్తి జిల్లా: నగర నిజం మే 17 ప్రతినిధి (ఎర్రమను బాలరాజు )ఇటీవల చైనా పాకిస్తాన్ నుంచి భద్రతా సవాళ్లు ఎదుర్కొంటున్న సందర్భంగా భారత ప్రభుత్వం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కేంద్ర రక్షణ శాఖ మంత్రి అమీషా. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ రక్షణ రంగానికి ఊతమిచ్చే విధంగా మరో 50 వేల కోట్ల రూపాయలు అదనంగా కేటాయించడం పట్ల భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సీనియర్ న్యాయవాది మున్నూరు రవీందర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన కేంద్ర ప్రభుత్వం రక్షణ రంగానికి కేటాయించిన బడ్జెట్ పై మాట్లాడుతూ ఇది ప్రపంచ దేశాలలోనే చారిత్రాత్మక నిర్ణయమని ఆయన అభివర్ణించారు. ఏ దేశంలో రక్షణ రంగానికి కేటాయించని బడ్జెట్ ను కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు దాదాపు 7 లక్షల కోట్లు దాటిందని గతంలో ఉన్న 6.81 లక్షల కోట్లు ఉందని వచ్చే పార్లమెంటు బడ్జెట్ సమావేశాలలో మరో 50 వేల కోట్లు కేటాయించడం వల్ల రక్షణ రంగం బడ్జెట్ ఏడు లక్షల కోట్లకు దాటిపోతుందని ఆయన అన్నారు. అంతేకాక భారత సరిహద్దులు నిరంతరం నిలువ నీడ లేకుండా ఎండ. వర్షం. చలి లెక్కచేయకుండా త్రివిధ దళాలు దేశ రక్షణ కోసం కాపలా కాస్తున్నారని ఈ దేశ రక్షణ కోసం భారతీయ జనతా పార్టీ ఎంతటికైనా త్యాగం చేస్తుందని అందుకే అధునాతన ఆయుధాల కొనుగోలు కోసం లక్షల కోట్ల బడ్జెట్ కేటాయిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఉగ్రవాదులపై ఉక్కు పాదం మోపుతూ వీరోచితంగా దేశ సైనికులు భార్య పిల్లలు కుటుంబాలను వదులుకొని పనిచేస్తున్నారని దేశ సైనికులు ఈ దేశ ప్రజలకు రుణపడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కాశ్మీర్లో జరిగిన ఉగ్రవాదుల దాడులలో 26 మంది ప్రయాణికులు మరణించడం నా తర్వాత జరిగిన పరిణామాల వల్ల పాకిస్తాన్ భారత్ మధ్యన జరుగుతున్న అంతర్గత పోరాటం అందరికీ తెలిసిన విషయం అయినా భారత ప్రభుత్వం పాకిస్తాన్ ఉగ్రముకలను తుద ముట్టించడంలో పై చేయి సాధించిందని ఆయన అభినందనలు తెలిపారు. ముఖ్యంగా రక్షణ రంగానికి దేశ సరిహద్దుల్లో భద్రత కాస్తున్న భద్రత దళాలకు ఈ బడ్జెట్ ధైర్యాన్ని నింపుతుందని సైనికులలో ఆత్మ సైర్యాని కోల్పోకుండా గుండె ధైర్యం కల్పిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. బడ్జెట్ మరింత పెంచినందుకు భారత ప్రభుత్వానికి భారతీయ జనతా పార్టీ నుంచి దేశ ప్రజల తరపున ఆయన కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.

# పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు

- తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు




కల్వకుర్తి : నగర నిజం మే 17 తలకొండపల్లి మండలంలోని శుక్రవారం నాడు పలు వివాహాలలో ఆహ్వాన మేరకు పాల్గొని నూతన వదూవరులను ఆశీర్వదించి శుభకాంక్షలు తెలియ చేసిన మాజీ ప్రజాప్రతినిధులు రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం మాదాయ పల్లి గ్రామ వాస్తవ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు భయ్య ఇస్తారయ్య అంజమ్మ దంపతుల కుమారుడు గోపాలకృష్ణ ముదిరాజ్ మానస వివాహం వెంకటేశ్వర కళ్యాణ మండపం లో పాల్గొని,చౌదర్ పల్లి పులిజాల వెంకటయ్య మల్లమ్మ, దంపతుల కుమారుడు రాము శ్రీవాని వివాహం తలకొండపల్లి దేవకి గార్డెన్ జరిగిన వాహంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించన శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ సర్పంచ్ మరిగట్ల హైమావతి రామస్వామి, మాజీ ఉప సర్పంచ్లు ఎం. ఏ.అజీజ్, ఎస్ సుధాకర్, కాంగ్రెస్ నాయకులు, మరి గట్ల పద్మమ్మ, మదిగట్ల యాదయ్య, టి కృష్ణయ్య గౌడ్, చిల్కం రవి, మదిగట్ల నెహ్రూ బాబు, మరి గట్ల నందం, బి మల్లేష్, కే నరసింహ, వి రాజు, ఎండి నసీర్ ,చింతకాయల లక్ష్మణ్, పులిజాల విష్ణు, మదు, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# కె.టి.ఆర్ -హరీష్ రావులతో భేటీ కల్వకుర్తి నియోజకవర్గం పై పలు సమస్యలపై వివరించిన

- తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ -ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్



కల్వకుర్తి : నగర నిజం హైదరాబాద్ మే 17 బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు బిఆర్ఎస్ పార్టీ హరీష్ రావుని వారి నివాసంలో శుక్రవారం నాడు మర్యాదపూర్వకంగా కలిసినఉప్పల వెంకటేష్ (తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్) హైదరాబాదులోని మాజీ మంత్రివర్యులు హరీష్ రావు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కల్వకుర్తి నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి మరియు కార్యకర్తలకు అండగా ఉండడం కోసం చేయాల్సిన కార్యక్రమాలను గురించి మాజీ మంత్రులతో సమాలోచన చేయడం జరిగింది. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరమునర పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల పైన పోరాటం చేయాలని ఉప్పల వెంకటేష్ కి కేటీఆర్ మరియు హరీష్ రావు సూచించడం జరిగింది.

# సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- యువత తమ లక్ష్యాల వైపు మొగ్గు చూపాలి
- శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు
- హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ సీఐ కృష్ణంరాజు
- మేడిపల్లిలో దొంగతనాలపై అవగాహన కార్యక్రమం




ఇబ్రహీంపట్నం, మే 16 ( నగరనిజం ) : సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ సీఐ కృష్ణంరాజు సూచించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ, తమ లక్ష్యాల వైపు మొగ్గు చూపాలని యువతకు సీఐ సూచించారు. యువత ఈజీ మనీకి అలవాటు పడి బెట్టింగ్, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని తెలిపారు. అలాంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. శుక్రవారం గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని మేడిపల్లి గ్రామంలో చెడు వ్యసనాలపై, డ్రగ్స్, ఆన్ లైన్ గేమ్స్, తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ కృష్ణంరాజు మాట్లాడుతూ... యువత శ్రమించి సాదించాల్సిన విజయాలను మరిచి మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ బంగారు జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని చెప్పారు. మండల పరిసరాలల్లో ఎక్కడైనా గంజాయి, డ్రగ్స్, గుడుంబా మరే ఇతర మత్తుకు సంబంధించిన వివరాలు గాని, వాటిని రవాణా చేసే వ్యక్తులు గాని ఉన్నట్టు అనుమానం ఉన్న వెంటనే తమ పరిధిలోని పోలీస్ అధికారులకు గాని, డైల్ 100 కు గాని, జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులకు తెలపాలని పేర్కొన్నారు. డ్రగ్స్, గంజాయి వాటికి దూరంగా ఉండాలన్నారు. యువత సక్రమమైన మార్గంలో నడుచుకోవాలని తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బెట్టింగ్, పేకాటలపై నిఘా ఉంటుందని తెలిపారు. అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలకు పోలీస్ వ్యవస్థ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఏదైనా సమస్యలు వచ్చినప్పుడు 100 నెంబర్ కు కాల్ చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రీన్ ఫార్మాసిటీ ఎస్ఐ తేజంరెడ్డి, పోలీస్ సిబ్బంది, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ' ఉద్యోగులు ప్రజల మన్ననలు పొందాలి '

- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తాండ్ర శ్రావణ్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, మే 16 ( నగరనిజం ) : ప్రభుత్వ ఉద్యోగులు ప్రజల మన్ననలు పొందుతూ విధి నిర్వహణలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు తాండ్ర శ్రావణ్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పశుసంవర్ధక శాఖలో ఖాళీలను భర్తీ ప్రక్రియ నిర్వహించిందన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో మండలంలోని ఏ ఎక్లాస్ ఖాన్ పేట, కొండారెడ్డిపల్లి, పాపిరెడ్డిగూడ గ్రామాల్లో ఉన్న పశు వైద్య ఉప కేంద్రాలకు రాష్ట్ర ప్రభుత్వం సిబ్బంది నియమించిందని ఆయన అన్నారు. పాపిరెడ్డిగూడ గ్రామంలో ఉన్న పశు వైద్య ఉప కేంద్రంలో శుక్రవారం లైవ్ స్టాక్ అసిస్టెంట్గా స్వప్న విధుల్లో చేరారు. ఈ సందర్భంగా తాండ్ర శ్రావణ్ రెడ్డి మాట్లాడుతూ... రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు. విధి నిర్వహణలో అవినీతికి ఆస్కారం లేకుండా ఉపకేంద్రం పరిధిలోని గ్రామాలలో పాడి రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని ఆయన అన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాడి పరిశ్రమ అభివృద్ధి కోసం, రైతుల కోసం కృషి చేస్తున్నారని అన్నారు. మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పశు వైద్య సిబ్బందిని కేటాయించేందుకు కృషి చేశారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో శివయ్య, అబ్బి సుందరయ్య, యాదయ్య, రాణి, రవీందర్, ఆంజనేయులు, సత్యం గౌడ్, రామస్వామి, రామచందర్, బిక్షపతి, కృష్ణయ్య, శ్రీను, నర్సింలు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత ...కేసు నమోదు...

- ఆత్మకూర్: ఎస్ ఐ- వి నరేందర్



వనపర్తి జిల్లా: నగర నిజం మే 17 ఆత్మకూరు మండలం రేజి%శీ%తల గ్రామం శివార నుండి శనివారం నా అక్రమంగా తరలిస్తున్న పక్క సమాచారంతో ఇసుక ఉదయం 6 గంటల సమయంలో రేజింతల గ్రామ శివారులోని ఊక చెట్టు వాగు నుంచి రేజింతల గ్రామానికి ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా మేరకు రేజింతల గ్రామ శివారులో పట్టుకొని ఆత్మకూరు పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది. పై ట్రాక్టర్ యొక్క డ్రైవర్ హరీష్ రెడ్డి మరియు ఓనర్ నరసింహారెడ్డి ట్రాక్టర్ నెంబర్: టీఎస్ ,32 టి,7924 లపై కేసు నమోదు చేయడం జరిగింది.ఎవరైనా అక్రమంగా ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక , మొరం, మట్టి, తరలించినట్లయితే చట్టరీత్య కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై నరేందర్ తెలిపారు

# నిస్వార్థంగా అన్నదానం చేసి దాతృత్వం చాటిన లయన్ బుడ్డ భాగ్యరాజ్

- ఆన్నార్థులకు అన్నదానం చేయడం పుణ్యకార్యం
- అన్నదానంతో పుణ్యం, పురుషార్థం సంక్రమిస్తాయి



మెదక్ బ్యూరో/నగర నిజం: తూప్రాన్, మే,15.లయన్ బుడ్డభాగ్యరాజ్ నిస్వార్థంగా అన్నదానం చేసి దాతృత్వం చాటారు. భాగ్యరాజు జన్మదినం పురస్కరించుకొని శ్రీ షిర్డీ సాయి సేవా ట్రస్ట్ భవన్ లో గురువారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్ బుడ్డ భాగ్యరాజ్ మాట్లాడుతూ ఆన్నార్థులకు అన్నదానం చేయడం పుణ్యకార్యం అని, అన్నదానంతో పుణ్యం, పురుషార్థం, సంతోషం సంక్రమిస్తాయన్నారు. నిరుపేదల ఆకలి తీర్చడంలో ఉన్న సంతృప్తి సంతోషం మరి ఎందులోకూడా లేదని ఉద్ఘాటించారు. అంతేగాకుండా మనలో మంచి స్వభావాన్ని పెంపొందించి ధర్మాన్ని నిలబేడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ లయన్ జానకిరామ్, ఆర్ఎంపీ, పీఎంపీ డాక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ అప్సర్ భాయ్, కాంగ్రెస్ యంగ్ డైనమిక్ లీడర్ కుమ్మరి రమేష్, కిష్టాపూర్ మన్నె రవి, గరిగే నర్సింగ్ రావు, రాము, అచ్యుత్ రెడ్డి, తాటి విశ్వం, సత్యనారాయణ యాదవ్, బల్ రాంరెడ్డి, ఆకుల కుమార్,మహేష్ యాదవ్.రమేష్ శ్రీనివాస్ రవికాంత్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు .

# గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్టు

- 810 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్న పోలీసులు

ఇబ్రహీంపట్నం, మే 16 ( నగరనిజం ) : గంజాయి చాక్లెట్లు తరలిస్తున్న ఇద్దరూ వ్యక్తులను ఆదిభట్ల పోలీసులు అరెస్టు చేసిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. ఆదిభట్ల ఎస్ఐ సుధాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... రాజస్థాన్ కు చెందిన షర్వాన్ కుమార్ తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని కమ్మగూడలో పాన్ షాప్ నిర్వహించేవాడు. తాను గత నాలుగు నెలలుగా రాజస్థాన్ నుండి గంజాయి చాక్లెట్లు కొనుగోలు చేసి వాటిని కూలీలకు విక్రయిస్తున్నాడు. ఈ క్రమంలో ఒడిషా రాష్ట్రానికి చెందిన అజిత్ సర్దార్ తో పరిచయం ఏర్పడింది. ఇద్దరు కలిసి గంజాయి చాక్లెట్ల వ్యాపారం చేద్దామని ఒక నిర్ణయానికి వచ్చారు. షర్వాన్ కుమార్ రాజాస్తాన్ నుండి గంజాయి చాక్లెట్లు తీసుకువచ్చి మరో వ్యక్తి బినోద్ సర్ధార్కు ఇస్తే తాను చుట్టు పక్కల నివాసం ఉండే లేబర్కు అమ్మడానికి ఇద్దరు కలిసి ప్లాన్ చేశారు. తమ ఒప్పందం ప్రకారం బుధవారం సాయంత్రం 4 గంటల ప్రాంతంలో 5 డబ్బాలలో 810 గ్రాముల గంజాయి చాక్లెట్లను షర్వాన్ కుమార్ రాజస్తాన్ నుండి తీసుకువచ్చి నాదర్గుల్ ఇండస్ట్రీయల్ ఏరియా టాటా అడ్వాన్స్ సిస్టమ్ దగ్గర బినోద్ సర్ధార్కు ఇస్తుండగా ఆదిబట్ల పోలీసులు విస్వసనీయ సమాచారంతో దాడి చేసి పట్టుకున్నారు. నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 810 గ్రాముల గంజాయి చాక్లెట్లు స్వాధీనం చేసుకుని వారిని రిమాండ్ కు తరలించామని పోలీసులు తెలిపారు.

# సమాజంతో భాగస్వామ్యమై డెంగ్యూ ను నివారించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులు ఆదేశించారు.



మెదక్ బ్యూరో/ నగర నిజం:మే 17శుక్రవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జాతీయ డెంగ్యూ దినోత్సవం పురస్కరించిని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సూపర్వైజర్లు, మల్టీపర్పస్ హెల్త్ వర్కర్స్, ల్యాబ్ టెక్ని టెక్నీషియన్స్ తో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డెంగ్యూ గురించి అవగాహన పెంచడానికి కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తొలిసారిగా 2010 మే 16 నుండి జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని ప్రారంభించారని వర్షాకాలంలో డెంగ్యూ కేసులు ప్రజలకు ప్రభలే ఆస్కారం ఉన్నందున ముందస్తు చర్యల్లో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించ డా.నీకి ఈ డెంగ్యూ దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు .డెంగ్యూ వ్యాధిపై జిల్లాలో ప్రజలను అప్రమత్తం చేస్తూ పరిసరాల పరిశుభ్రత అవగాహన కల్పించాలని తెలిపారు. డెంగ్యూ మరియు ఇతర కీటక జనిత వ్యాధులు ప్రజలకు ప్రబలకుండా జూన్ నెల నుండి ప్రణాళికలు సిద్ధం చేసుకుని అనుగుణంగా క్షేత్రస్థాయిలో ఆశా కార్యకర్తలు , వైద్య సిబ్బంది పనిచేయాలన్నారు.డెంగ్యూ లక్షణాలు ఉన్నటైతే మీ దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, జిల్లా ఆసుపత్రికి వెళ్ళి తగిన వైద్య పరీక్షలు చేసుకుని చికిత్స చేయించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు డెంగ్యూ జ్వరం రాకుండా ఈ జాగ్రత్తలు తీసుకోవాలని, దోమలు పుట్టకుండా, కుట్టకుండా చూసుకోవాలి మరియు దోమల నివారణ కొరకు తీసుకోవలసిన జాగ్రత్తలు- తీసుకోవాలన్నారు.ప్రతి మంగళ, శుక్రవారం డ్రైడే గా, పొడి దినముగా పాటించి నీటి నిలువలు అన్ని శుభ్రపరిచి, ఆరబెట్టి తిరిగి నింపుకోవాలి దోమలు పుట్టకుండా, కుట్టకుండా చూసుకుందాం- డెంగ్యూని నివారిద్దాం. అని అన్నారు.మాత శిశు మరణాలు తగ్గించేందుకు విశేష కృషి చేయాలని చెప్పారు.అనంతరం జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవ వాల్ పోస్టర్స్ ను కలెక్టర్ ఆవిష్కరించారుకార్యక్రమములో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, జిల్లా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ సునీత, ఇంటర్మీడియట్ అధికారి మాధవి, డిప్యూటీ డీఎంహెచ్వోలు సృజన, జ్ఞానేశ్వర్, డి.సిహెచ్వోలు డాక్టర్ శివ దయాల్ జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ కోఆప్షన్ నెంబర్ లింగారం సురేష్ గౌడ్ దంపతులకు పెళ్లిరోజు వేడుకలు




షాద్నగర్ ప్రతినిధి మే 16 నగర నిజం కొత్తూరు మండల పరిధిలోని ఎస్ బి పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఈరోజు ఎస్పీ పల్లి మాజీ కోఆప్షన్ నెంబర్ లింగారం సురేష్ గౌడ్ పెళ్లిరోజు సందర్భంగా వారి దంపతులకు పూలమాలతో శాలువలతో ఘనంగా సన్మానం చేసి వారికి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మన్నె దేవేందర్, మన్నె మల్లేష్, అంబటి శ్రీశైలం, జామకాయల సిద్దు, అంబటి వెంకటేష్, మాల్దేవ్ రాజేష్, అంబటి నందు, రుణాల సాయిలు, ఏషా మోని, లింగం, తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# చివరి గింజ వరకు మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

- రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి
- హమాలీలు, రవాణా వాహనాల కొరత లేకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలి
- ధాన్యం కొనుగోలు, రేషన్ కార్డుల జారీపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్



మెదక్ బ్యూరో/ నగరనిజం: మే 16యాసంగి సీజన్ లో రైతులు పండించిన వరి ధాన్యం చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.శుక్రవారం, హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు, పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి. ఎస్. చౌహాన్ లతో కలిసి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధాన్యం కొనుగోళ్లపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ నేపథ్యంలో జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఇంచార్జ్ అదనపు కలెక్టర్ భుజంగరావు తో కలిసి జిల్లా కలెక్టర్ ఈ దృశ్య మాధ్యమ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులు పండించిన ప్రతి గింజను మద్దతు ధరపై కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, రాష్ట్రంలో రికార్డు స్థాయిలో 57 లక్షల ఎకరాల్లో వరి పంట సాగు జరిగిందని, ప్రభుత్వం దాదాపు 17 వేల కోట్ల ఖర్చు చేస్తూ, 70 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేస్తుందని, వీటికి అదనంగా సన్న రకం ధాన్యానికి క్వింటాల్ రూ. 500 బోనస్ చెల్లిస్తున్నామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఓపీఎంఎస్ లో నమోదు చేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి నగదు జమ అవుతుందన్నారు. రానున్న 15 రోజులు ఎంతో కీలకమని, ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీలు, రవాణా వాహనాల కొరత రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని మంత్రి కలెక్టర్లను ఆదేశించారు.కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన గోనె సంచులు, టార్పాలిన్ లను సరిపడా అందుబాటులో పెట్టుకోవాలన్నారు. రైస్ మిల్లర్లతో కలెక్టర్ లు, ఉన్నతాధికారులు చర్చించాలని, జిల్లాల్లో అవసరమైతే ఇంటర్మీడియరీ గోదాములకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలన్నారు.అకాల వర్షాల కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని తడిచిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని మంత్రి, జిల్లాల కలెక్టర్లకు సూచించారు.జనవరి 26, 2025 తరువాత రాష్ట్రంలో నూతనంగా 1,57,467 రేషన్ కార్డులను పంపిణీ చేశామని, వీటి ద్వారా 16 లక్షల 67 వేల 936 మంది ప్రజలకు అదనంగా రేషన్ అందుతుందని మంత్రి తెలిపారు. మీ–సేవా కేంద్రాలు, ప్రజాపాలన కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తుల పరిశీలనను పూర్తి చేసి అర్హులకు రేషన్ కార్డులను జారీ చేయాలని మంత్రి వెల్లడించారు.అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం కలెక్టర్లు ప్రణాళికాబద్ధంగా యాసంగి పంట కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిత్యం కలెక్టర్లు తనిఖీ చేయాలని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు.తదనంతరం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా 7 లక్షల 70 వేల 477 మంది రైతుల నుంచి 49.53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, రూ. 8 వేల 42 కోట్లు మద్దతు ధర కింద చెల్లించామన్నారు.ధాన్యం రవాణాకు వాహనాల ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, రైస్ మిల్లుల వద్ద ధాన్యం బస్తాల అన్ లోడింగ్ ఆలస్యం కాకుండా చూడాలని, హమాలీల కొరత ఉండకుండా జాగ్రత్త పడాలన్నారు. గత ఆరు నెలల కాలంలో రేషన్ తీసుకోకపోవడం, ఇతర రాష్ట్రాలకు చెందిన నకిలీలను, చనిపోయిన వారి పేర్లు ఉండటం వంటి వివిధ కారణాల వల్ల భారత ప్రభుత్వం నుంచి వచ్చిన సమాచారం ప్రకారం 96 వేల 240 రేషన్ కార్డుల పరిధిలోని లక్షా 62 వేల 777 మంది లబ్ధిదారులు అనుమానాస్పదంగా ఉన్నారని, జిల్లాల వారీగా సంబంధిత జాబితా అందించామని, వీటిపై విచారణ చేసి వివరాలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి సురేష్ రెడ్డి, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


# ధాన్యం కొనుగోళ్లు, కేంద్రాల నిర్వహణ, రవాణాలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

- అకాల వర్షాలకు రైతులు ఇబ్బంది పడకుండా చర్యలు... జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



మెదక్ బ్యూరో/ నగర నిజం:శుక్రవారం, సంగారెడ్డి జిల్లా.ధాన్యం కొనుగోళ్లు, కొనుగోలు కేంద్రాల నిర్వహణ, ధాన్యం రవాణాలో ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకుంటే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు హెచ్చరించారు. శుక్రవారం కలెక్టర్ కొండాపూర్ మండలం తొగర్ పల్లి గ్రామంలో పి.ఎ.సి.ఎస్ ఆధ్వర్యంలో నడుస్తున్న ధాన్యం, జొన్నల కొనుగోలు కేంద్రాలను సందర్శించి, నిర్వహణపై తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సంగారెడ్డి జిల్లాలో అకాల వర్షాల దృష్ట్యా రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సంబంధిత అధికారులను ఆదేశించారు. వర్షాల వల్ల ధాన్యం తడిసిపోకుండా, నాణ్యత కోల్పోకుండా నిర్దిష్ట చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తారుపాళాలు (టార్పాలిన్లు), గన్ని సంచులు సిద్ధంగా ఉంచాలని సూచించారు. వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాలు, ఐకెపి, శాఖల ఆధ్వర్యంలో నడుస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలన్నీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్దిష్ట మద్దతు ధరలకు కొనుగోలు చేయాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని, గన్ని సంచులు,టార్పాలిన్లు వంటి అవసరమైన సామగ్రిని ముందుగానే అందుబాటులో ఉంచాలని సూచించారు.కేంద్రాలలో నిల్వ చేసిన ధాన్యాన్ని తక్షణమే రవాణా చేయాలని, రవాణాలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ట్రాక్టర్లు, లారీల వినియోగానికి ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు. తేమ శాతం కొంచెం ఎక్కువగా వున్నా ధాన్యాన్ని తీసుకోవాలని రైస్ మిల్లర్లకు ,డీలర్లకు సూచించారు . ధాన్యం కొనుగోలు అనంతరం రైతుల ఖాతాలలో నేరుగా డబ్బులు జమయ్యేలా ఆన్‌లైన్‌లో ఖాతా వివరాలు సమర్థవంతంగా నమోదు చేయాలని, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని తడిసిపోకుండా ధాన్యాన్ని తక్షణమే తరలించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రవాణా ప్రక్రియలో ఆటంకాలు ఏర్పడకుండా ముందస్తుగా రవాణా ఏర్పాట్లు పూర్తిచేయాలని సూచించారు. అదే కేంద్రంలో నిర్వహిస్తున్న జొన్నల కొనుగోలు కేంద్రాన్ని కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం జొన్నలకు ఏం.ఎస్.పి ద్వారా గిట్టుబాటు ధర రూ.3371 అందిస్తోందని, ఇది మార్కెట్లో రైతులకు వస్తున్న ధరతో పోలిస్తే రూ.1400 అధికమని తెలిపారు. ప్రతి ఎకరాకు 14 క్వింటాళ్ల మేరకు జొన్నలు కొనుగోలు చేస్తున్నందుకు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్, ఆర్‌డీఓ రవీందర్ రెడ్డి, తహసీల్దార్ అశోక్, పి.ఎ.సి.ఎస్ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి



షాద్నగర్ ప్రతినిధి మే 16 నగర నిజం చేవెళ్ల పద్మావతీ కన్వెన్షన్ హాల్ లో కొత్తూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు భార్గవ్ గౌడ్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి గారు, మాజీ ఎమ్మెల్యే శంకర్ రావు గారు, నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండ నాగేష్, మాజీ సర్పంచులు వెంకట్ రెడ్డి, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శంషాబాద్ మాజీ ఉపసర్పంచ్ రాచమల్ల దాసు విజయలక్ష్మి పెళ్లిరోజు వేడుకలు

- రాచమల్ల దాసు -విజయలక్ష్మి దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన వివిధ పార్టీల నేతలు
- కుటుంబ సభ్యుల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్న దాసు విజయలక్ష్మి





రాజేంద్రనగర్, మే 16(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ మాజీ ఉపసర్పంచ్, మాజీ ఎంపిటిసి సభ్యుడు రాచమల్ల దాసు – విజయలక్ష్మి పెళ్లిరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం నాడు శంషాబాద్ మున్సిపాలిటీ పరిధి రుద్రా కాలనీ లోని తన నివాసంలో జరిగిన 47వ వివాహ వార్షికోత్సవ వేడుకల్లో వివిధ పార్టీల నేతలు పాల్గొని దాసు విజయలక్ష్మి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. శంషాబాద్ సింగిల్ విండో మాజీ చైర్మన్ నంది బల్వంత్ రెడ్డి,బీజేపీ సీనియర్ నేత యుఎస్ నరసింహ,మాజీ కౌన్సిలర్ వై.కుమార్, కాంగ్రెస్ సీనియర్ నేత ఆజం ఖాన్, ముదిరాజ్ సంఘం నేత మెరుగు సురేష్ ముదిరాజ్, లింగం బిక్షపతి తదితర నేతలు రాచమల్ల దాసు విజయలక్ష్మి దంపతుల చేత కేక్ కట్ చేయించి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దంపతులు ఇద్దరికీ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. మరోవైపు రంగారెడ్డి జిల్లా సీనియర్ జర్నలిస్టులు బొడ్డు మనోహర్,మంచర్ల శ్రీనివాస్, మధురానగర్ కాలనీ అసోసియేషన్ నేత జెల్లపల్లి శ్రీనివాస్, బాసుపల్లి కిషోర్ అలియాస్ చిన్న తదితర నేతలు రాచమల్ల దాసు, విజయలక్ష్మి దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు దంపతులు ఇద్దరి చేత కేక్ కట్ చేయించి అభినందనలు తెలిపారు. దేవుడి ఆశీస్సులతో దాసు విజయలక్ష్మి దంపతులు కలకాలం చల్లగా వర్ధిల్లాలని నేతలు ఆకాంక్షించారు.

# మహిళలు స్వయం కృషితో ఎదగాలి : అంజలిదేవి




ఇబ్రహీంపట్నం, మే 16 ( నగరనిజం ) : మహిళలు స్వయం కృషితో ఆర్థికంగా ఎదగాలని జన శిక్షణా సంస్థాన్ జిల్లా ఫీల్డ్ కో ఆర్డినేటర్ అంజలిదేవి అన్నారు. జన శిక్షణ సంస్థాన్ ఆధ్వర్యంలో యాచారం మండల పరిధిలోని మాల్ గ్రామంలో మూడు నెలలుగా టైలారింగ్, ఎంబ్రాయిడింగులో మహిళలకు శిక్షణ ఇచ్చారు. శిక్షణ పూర్తి చేసుకున్న 80 మంది మహిళలకు ఆమె శుక్రవారం సర్టిఫికేట్లు అందజేశారు. అనంతరం అంజలిదేవి మాట్లాడుతూ... మహిళలు స్వయం కృషితో ఆర్థిక ప్రగతి సాధించాలన్నారు. మహిళలు నేటి సమాజంలో పురుషులతో సమానంగా పోటీ పడాలన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాల్లోనూ ఎదగాలని ఆకాంక్షించారు. శిక్షణ సమయంలో మాజీ సర్పంచ్ చిన్నోళ్ళ పద్మజ జహంగీర్, బట్టు శ్రీనివాస్ సహకరించారని తెలిపారు. వారికి ప్రత్యేకంగా ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతి, మాజీ వార్డు సభ్యులు ఈశ్వర్, కిషన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ' ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య '



ఇబ్రహీంపట్నం, మే 16 ( నగరనిజం ) : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని మేడిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉదయశ్రీ అన్నారు. శుక్రవారం యాచారం మండల పరిధిలోని మేడిపల్లి గ్రామంలో డ్వాక్రా సంఘాల మహిళలతో ఆమె సమావేశం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో పుస్తకాలు, యూనిఫాం, భోజనం ఉచితంగా అందజేస్తారని తెలిపారు. అనుభవంతో కూడిన ఉపాధ్యాయులు కూడా ఉంటారన్నారు. సర్కార్ బడులల్లో మెరుగైన విద్యాభోధన, సకల వసతులు ఉంటాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాలన్నారు. అందుకు పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపకుండా ప్రభుత్వ పాఠశాలలకు పంపాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలు ముద్దు అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి, పాఠశాలల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఆమె కోరారు. విద్యావ్యవస్థ మెరుగుపడటానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. అందుకు తప్పనిసరిగా చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# మతిస్థిమితం లేని యువతి అదృశ్యం



ఇబ్రహీంపట్నం, మే 16 ( నగరనిజం ) : మతిస్థిమితం లేని యువతి అదృశ్యమైన ఘటన ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని కొంగరకలాన్ గ్రామానికి చెందిన హంసమ్మ ( 29 ) ఈనెల 12న ఇంటి నుండి బయటకు వెళ్లి అదృశ్యమైంది. ఎక్కడ వెతికినా ఆచూకీ లభించలేదు. దాంతో కుటుంబ సభ్యులు ఆదిభట్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఆమె ఎక్కడన్నా కనబడితే, ఎవరైనా చూసినచో వెంటనే 8712662383, 8712662671 ఫోన్ నెంబర్లకు తెలియజేయాలని పోలీసులు తెలిపారు.

# అందరికీ ఆదర్శంగా పుష్పారాణి

### బీఎస్సీ నర్సింగ్ మూడవ సంవత్సరం ఫలితాల్లో 700 కు గాను 695 మార్కుల ఉత్తీర్ణత




మేడిపల్లి/నగర నిజం : మేడిపల్లిలోని మాతృ అభయ ఫౌండేషన్ అనాధాశ్రమానికి చెందిన జి. పుష్పరాణి కాళోజి నారాయణరావు యూనివర్సిటీ అనుబంధ టి.జి.ఎస్.ఆర్.టి.సి నర్సింగ్ కాలేజీలో బీఎస్సీ నర్సింగ్ మూడో సంవత్సరం చదువుకుంటుంది. ఇటీవల ఆ సంవత్సరం గాను వెలవడిన ఫలితాల్లో 700 కు 695 మార్కులు సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచింది. ఈ సందర్భంగా ఆమెను ఆశ్రమం వ్యవస్థాపకులు రమేష్, జనరల్ సెక్రెటరీ దేవి, ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ వజ్జల ప్రతాప్ కుమార్ పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సన్మానం చేశారు. అనంతరం పుష్ప రాణి మాట్లాడుతూ ఇన్ని మార్కులు రావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. తనకు అన్ని విధాలుగా ప్రోత్సహించిన ఆశ్రమం నిర్వాహకులకు, కాలేజ్ సిబ్బందికి ధన్యవాదాలుతెలిపారు. భవిష్యత్తులో ఇంకా ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థానానికి చేరుకుని ఈ ఆశ్రమానికి అండగా ఉంటానని అన్నారు. తదనంతరం ఆశ్రమం వ్యవస్థాపకులు రమేష్, జనరల్ సెక్రెటరీ దేవి మాట్లాడుతూ అన్ని ఉన్న, వసతులున్నా సరిగా చదవలేని విద్యార్థులు ఎంతోమంది ఉన్నారు. కానీ ఒక అనాధ కష్టపడి చదివి ఇంత పెద్ద ఉత్తీర్ణత సాధించడం గొప్ప విషయమని అందరికీ ఇది స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. పుష్పారాణి మరిన్ని ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరానికి చేరుకుని అందరికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. తర్వాత డాక్టర్ వజ్జల ప్రతాప్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇలాంటి వాళ్లకు సహాయ సహకారాలు అందించాలని సొంత ఆశ్రమాలను నిర్మించి ఇవ్వాలని కోరారు.